హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు**:
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో "బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 4: మోషే, ఇశ్రాయేలీయుల చరిత్ర గురించి పరిచయము . . . . . . . . . . . . . . . 1
2. వేగులవారి సమాచారము . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 4: మోషే, ఇశ్రాయేలీయుల చరిత్ర గురించి పరిచయము

దేవుడు అబ్రాహాముకు చేసిన వాగ్దానాలు నెరవేరు సమయం వచ్చింది. అబ్రాహాము సంతానము ఐగుప్తు దేశములో అధికంగా విస్తరించింది. దేవుడు వాగ్దానము చేసిన కనాను దేశానికి ఇశ్రాయేలీయులు తిరిగి వెళ్ళవలసిన సమయం వచ్చింది. ఐగుప్తు దేశము నుండి కనాను దేశమునకు ఇశ్రాయేలీయులు చేసిన ప్రయాణం ఎంతో ఆసక్తికరమైనది.

ఇశ్రాయేలీయులను పంపించుమని మోషే ఫరోను అడగడం ద్వారా మన పాఠములు ప్రారంభమై మోషే మరణముతో పూర్తి అవుతాయి. మోషే జీవితంలోని 40 సంవత్సరములు ఇందులో చాలా విపులంగా గా వివరించబడ్డాయి. ఈ విషయాలన్నీ మోషేచేత వ్రాయబడ్డాయి.

ఐగుప్తు దేశం మీద పది తెగుళ్ళు, ఎర్ర సముద్రమును పాయలుగా చేయుట, మన్నా కురిపించుట, బండలో నుండి నీరు పంపుట వీటన్నింటిలో దేవుడు వారికి తోడుగా ఉండి నడిపించాడు అని మనము గ్రహించవచ్చు.

ఏ విధముగా జీవించాలి అనే విషయాన్ని దేవుడు పది ఆజ్ఞల ద్వారా మోషేకు వివరించాడు. కాని ఇశ్రాయేలీయులు దేవుని ఆజ్ఞలను అనేకమార్లు అతిక్రమిస్తూ, ప్రభువును విశ్వసించని వారుగా ఉన్నారు. వారి అవిధేయత వలన 40 సంవత్సరములు వారు అరణ్యములోనే తిరుగులాడ వలసి వచ్చింది. మోషే తన మరణానికి ముందు కూడా ప్రభువుకు విధేయులుగా ఉండమని ఇశ్రాయేలీయులను హెచ్చరించాడు. మోషే మంచి నాయకుడు, కానీ కాదేషు దగ్గర చూపిన అవిధేయత వలన వాగ్దాన దేశములోనికి ప్రవేశించ లేకపోయాడు.

ఈ పాఠాలన్నింటిలో దేవుని స్వభావమును, ఆయన ఆజ్ఞలు కట్టడలు గురించి మనము తెలుసుకుంటాము.

* దేవుని నమ్మకత్వం - తన జనులకు చేసిన వాగ్దానములు నెరవేర్చుట (1వ పాఠము)
* దేవుని శక్తి - తెగుళ్ళు - ఎర్ర సముద్రమును దాటించుట (2, 4 పాఠములు)
* దేవుని ప్రేమ, వాత్సల్యము - అరణ్యములో అవసరములు తీర్చుట (5, 6 పాఠములు)
* దేవుని పరిశుద్ధత - సీనాయి పర్వతం (7, 8 పాఠములు)
* దేవుని కోపము - పాపమును శిక్షించుట (9, 10 పాఠములు)
* దేవుని దయ - పస్కా పండుగ, సర్పమును పైకి ఎత్తుట (3,11 పాఠములు)

ప్రభువు యొక్క అద్భుత కార్యాలను చూచే ఆధిక్యత ఇశ్రాయేలీయులకు దొరికింది. ఇశ్రాయేలీయులు ఇవన్నీ చూచి ప్రభువును ప్రేమించడానికి బదులుగా ఎంతగానో తిరగబడటం మనము చూస్తాము. మానవ హృదయము యొక్క చెడుతనము దీనిని బట్టి గ్రహించవచ్చు.దేవుడు మన యెడల చూపిస్తున్న ప్రేమకు ప్రతిగా మనము ఎంతో విధేయులమై జీవించాలి అని పిల్లలకు నేర్పించాలి. దేవుని గురించి తెలిసి కూడా ఆయన నుండి దూరముగా వెళ్లడం ఎంతో భయంకరమైన విషయం.

# అధ్యాయము 2: వేగులవారి సమాచారము

సంఖ్యా. 13,14; ద్వితీ.1:19-46; కీర్తన 106:24-26; హెబ్రీ 3:7-19

**ఉద్దేశము**: అవిశ్వాసము ఎంత ప్రమాదకరమైనది అని బోధించుట.

**ముఖ్యాంశము**: వేగు చూచువారు అంటే ఎవరో తెలుసా? ఇతర దేశము లేదా ప్రాంతము గురించి రహస్య సమాచారం తెచ్చే వ్యక్తిని వేగు చూచువాడు అంటారు. అంటే డిటెక్టివ్ అనుకోండి. యుద్ధ సమయంలో చాలామంది శత్రు దేశపు సమాచారం రహస్యముగా తెలుసుకుని తమ దేశానికి అందిస్తారు. అలా చేయడం వలన దేశానికి విజయం సాధించడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి అని వారికి తెలుసు. ఈ రోజు కొందరు వేగులవారిని గురించి మనము తెలుసుకుందాము. వారికి అప్పగించబడిన పనిని వారు పూర్తి చేసి ఎటువంటి సమాచారం ఇచ్చారో తెలుసుకుందాం.

**గతావారము**: సీనాయి పర్వతం దగ్గర ఇశ్రాయేలీయులు ఒక సంవత్సరం పాటు ఉన్నారు. దేవుడు వారికి పది ఆజ్ఞలు వ్రాసిన పలకలను మోషే ద్వారా ఇచ్చాడు. మోషేకు దేవుడు చెప్పిన కొలతల ప్రకారం వారు ప్రత్యక్షపు గుడారాన్ని నిర్మించారు. ఇశ్రాయేలీయులు దేవుని ఆజ్ఞలు పాటించకుండా బంగారపు దూడను చేసుకొని పూజించినందుకు దేవుడు కోపగించి వారిలో కొందరిని చంపివేసినట్లు చూసాము. దేవుడు ఎంతో ఆగ్రహంతో ఇశ్రాయేలీయులను నశింప చేయాలని చూచినప్పుడు మోషే వారి కొరకు ప్రార్థించాడు. అప్పుడు దేవుడు వారిని నాశనము చేయకుండా అబ్రాహాము, ఇస్సాకు,యాకోబులకు తాను ప్రమాణము చేసిన వాగ్దాన దేశమునకు వారికి తోడుగా ఉండి నడిపిస్తాను అని చెప్పాడు (నిర్గమ 33:1-3).

**కనాను దేశము( పొలిమేర) సరిహద్దు**: ఇశ్రాయేలీయులు సీనాయి పర్వతం వదిలి ప్రయాణించవలసిన సమయం వచ్చింది. ఎప్పటివలె మేఘస్తంభము సాక్ష్యపు మందిరము మీద నుండి పైకెత్తబడగానే ఇశ్రాయేలీయులు తమ ప్రయాణం ప్రారంభించారు (సంఖ్యా. 10:11-12). వారు ఘోరమైన అరణ్యములో గుండా చాలా దినములు ప్రయాణించి దేవుడు వాగ్దానం చేసిన దేశపు సరిహద్దుకు చేరుకున్నారు (ద్వితీ 1:19). వారు చేరిన ప్రాంతము పేరు కాదేషు బర్నేయ. వారు తమకు ఎదురుగా ఉన్న కొండలను దాటితే వాగ్దాన దేశం ప్రవేశిస్తారు. ఆ కొండల అవతలి దేశము ఎలా ఉంటుంది అని ఇశ్రాయేలీయులు చాలా ఉత్సాహంగా ఎదురు చూస్తూ ఉండి ఉండవచ్చు. అప్పుడు మోషే ఇశ్రాయేలీయులను చూచి "ఇదిగో నీ దేవుడైన ప్రభువు ఈ దేశమును నీకు అప్పగించెను. నీ పితరుల దేవుడు నీతో సెలవిచ్చినట్లు దాని స్వాధీనపరచు కొనుము భయపడకుము అధైర్య పడకుము"అని చెప్పాడు.(ద్వితీ 1:21) ప్రభువు చెప్పిన మాటలను మోషే వారికి తెలియ చేశాడు కానీ వారు ముందుగా మనుష్యులను పంపి ఆ దేశపు సమాచారం తెలుసుకుని రావడం మంచిది అని సలహా ఇచ్చారు(ద్వితీ 1:22).

**వేగు చూచువారిని పంపించుట**: ఒక్కొక్క గోత్రం నుండి ఒకరిని ఎన్నుకొని 12 మందిని ఆ దేశమును చూచుటకు పంపారు. ఆ 12 మంది రహస్యముగా, జాగ్రత్తగా వెళ్లి ఆ దేశమును గురించిన సమాచారము తెలిసికొని తిరిగి వచ్చి వివరాలు తెలియపరచాలి. అది చాలా ప్రమాదకరమైన పని. వారిని ఎవరైనా పట్టుకుంటే చంపివేస్తారు. ఆ దేశము ఎటువంటిదో, దానిలో నివసించు జనులు బలవంతులో, బలహీనులో, వారు కొద్ది మందిగా ఉన్నారో లేదా విస్తారముగా ఉన్నారో , వారు నివసించు భూమి ఎట్టిదో అది మంచిదా చెడ్డదా, వారు నివసించు పట్టణములు ఎట్టివో వారు గుడారములలో నివసిస్తారో లేదు కోటలలో నివసిస్తారో, ఆ భూమి సారమైనదో, నిస్సారమైనదో, దానిలో చెట్లు ఉన్నవో లేదో చూచి ఆ దేశపు పండ్లలో కొన్ని తీసుకుని రావలసినదిగా మోషే ఆ 12 మందికి చెప్పి పంపించాడు.

**వేగులవారు తిరిగివచ్చుట** : వారు వేరువేరుగా విడిపోయి ఆ దేశంలోని అనేక ప్రాంతాలు పరిశీలించి ఉండవచ్చు . రహస్యముగా తెలిసికొన గలిగినంత సమాచారము వారు తెలుసుకున్నారు. వారు 40 దినములు ఆ దేశమును సంచరించి చూచిన తరువాత మోషే దగ్గరకు తిరిగి వచ్చారు. వారు మోషే దగ్గరకు రాగానే ఇశ్రాయేలీయుల సర్వసమాజము వారి దగ్గరకు ఎంతో ఉత్సాహముతో చేరుకున్నారు. వారు చెప్పబోయే సమాచారము వినడానికి సిద్ధంగా ఉన్నారు. అక్కడనుండి ద్రాక్ష గెలను ఇద్దరు మోసికొని తీసుకొని వచ్చారు. వారు కొన్ని దానిమ్మ పండ్లను కొన్ని అంజూరపు పండ్లను కూడా తీసుకుని వచ్చారు. వారు చూచిన విషయాలను అందరికీ చెప్పటానికి మొదలుపెట్టారు.

మొదట మంచి సమాచారాన్ని చెప్పసాగారు. వారు మోషేతో, మిగిలిన వారితో -"నీవు పంపిన దేశమునకు వెళ్లితిమి. అది పాలు తేనెలు ప్రవహించు దేశమే" అని చెప్పారు. ఆ మాటలను బట్టి తినడానికి, త్రాగడానికి అవసరమైనవి అన్నీ అక్కడ ఉన్నాయి అని అర్థం చేసుకొనవచ్చు. అది అన్నీ మంచివాటితో నిండినదేశము. ఏమీ దొరకని ఎడారులు, అరణ్యప్రాంతముల గుండా వచ్చిన ఇశ్రాయేలీయులకు వారి మాటలు ఒక కల వలె అనిపించాయి. తన ప్రజలకు ప్రభువు వాగ్దానం చేసిన దేశం ఎంతో అందమైనది, సమృద్ధి గలది అని వారు గ్రహించారు.

**చెడు సమాచారము**: మంచి విషయాలు చెప్పిన తరువాత ఆ పన్నెండు మందిలో పదిమంది ఆ దేశం గురించి చెడ్డ సమాచారం చెప్పటం మొదలుపెట్టారు. వారు మోషేతో, మిగిలిన వారితో - "అయితే ఆ దేశములో నివసించు జనులు బలవంతులు. వారి పట్టణములు ప్రాకారముగలవి. అవి మిక్కిలి గొప్పవి మరియు అక్కడ అనాకీయులను చూచితిమి" అని చెప్పారు. 12 మందిలో ఒకడైన కాలేబు జనులను నెమ్మది పరచి - "మనము నిశ్చయముగా వెళ్ళుదుము దానిని స్వాధీనపరచు కొందుము. దాని జయించుటకు మన శక్తి చాలును"అని చెప్పాడు. కాని ఆ పది మంది తిరిగి - "ఆ మనుష్యులు ఆ జనులు మనకంటె బలవంతులు. మనము వారిమీదికి పోజాలము. మేము సంచ రించి చూచిన దేశము తన నివాసులను భక్షించు దేశము. దానిలో మాకు కనబడిన జనులందరు ఉన్నత దేహులు. మా దృష్టికి మేము మిడుతల వలె ఉంటిమి. వారి దృష్టికిని అట్లే ఉంటిమి" అని చెప్పారు. వారు చెప్పిన చెడు సమాచారము విని ఇశ్రాయేలీయులు ఆ దేశమునకు వెళ్ళకూడదని నిర్ణయించుకున్నారు.

ఇశ్రాయేలీయులు ఆ రాత్రి అంతా గట్టిగా ఏడ్చారు. వారు మోషే అహరోనుల మీద సణుగుటకు మొదలుపెట్టారు. వారందరు మోషే అహరోనులతో - "అయ్యో ఐగుప్తులో మేమేల చావలేదు? ఈ అరణ్యమందు మేమేల చావలేదు? మేము కత్తివాత పడునట్లు దేవుడు మమ్మును ఈ దేశములోనికి ఏల తీసికొని వచ్చెను? మా భార్యలు మా పిల్లలు కొల్ల పోవుదురు. తిరిగి ఐగుప్తుకు వెళ్ళుట మాకు మేలుకాదా" అని అన్నారు. వారు నాయకుని ఒకని నియమించుకొని ఐగుప్తుకు తిరిగి వెళ్ళిపోదాము అని ఒకరితో ఒకరు మాట్లాడుకున్నారు, ఎంత భయంకరం? వారు దేవుడు అప్పటివరకు తమకు చేసిన ఉపకారములన్నింటిని, సూచక క్రియలను మరచిపోయి వాగ్దాన భూమిని స్వాధీనపరచుకోకుండా తిరిగి వెళ్లాలి అనుకోవడం ఎంత బాధకరం! మోషే అహరోనులతో పాటు 12 మందిలో ఇద్దరు అయిన యెహోషువ కాలేబులు కూడా వారి ప్రవర్తనను బట్టి ఎంతో బాధ పడ్డారు. వారు ఇరువురు ఇశ్రాయేలీయులతో - "మేము సంచరించి చూచిన దేశము మంచిదేశము. ఆ దేశ ప్రజలకు మీరు భయపడకుడి. ప్రభువు మనయందు ఆనందించిన ఎడల ఆ దేశంలో మనలను చేర్చి దానిని మనకిచ్చును" అని చెప్పారు. కాని ఇశ్రాయేలీయులు ఆ మాటలు వినకుండా వారిని రాళ్లతో కొట్టి చంపాలి అని అనుకున్నారు. ఆ సమయములో అకస్మాత్తుగా ప్రత్యక్షపు గుడారములో ప్రభువు మహిమను ఇశ్రాయేలీయులు అందరూ చూశారు.

**దేవుని శిక్ష** : ఇశ్రాయేలీయుల మాటలకు దేవుడు ఎలా స్పందించి ఉంటాడు?

అవును, దేవుడు ఎంతో ఆగ్రహంతో నిండిపోయాడు. దేవుడు అప్పటివరకు వారి యెడల చూపిన అపారమైన ప్రేమను మరచి, దేవుడు మాకు సహాయము చేయడు అని వారు ఎలా అనుకున్నారు? అరణ్యములో తాను ఇశ్రాయేలీయులకు చేసిన గొప్ప కార్యములు వారు మరచి వారు పదేపదే తిరుగుబాటు చేయడం దేవునికి ఆగ్రహాన్ని కలిగించింది. అంతకుముందు వలె వారిని నాశనం చేయకుండా క్షమించమని మోషే ప్రార్థించాడు. దేవుడు వారిని నాశనం చేయలేదు గాని వారిలో ఒక్కరు కూడా వాగ్దాన దేశము చూడనే చూడరు అని చెప్పాడు. తిరిగి ఎర్ర సముద్రపు మార్గములో అరణ్యమునకు ప్రయాణమై వెళ్లుమని దేవుడు వారికి చెప్పాడు. ఆ అరణ్యములో 40 సంవత్సరములు వారు తిరుగులాడు చుందురు అని కూడా చెప్పాడు. 25 సంవత్సరముల కంటె తక్కువ వయస్సు గల వారు మాత్రమే బ్రతుకుతారు, వారు మాత్రమే వాగ్దాన దేశములో ప్రవేశిస్తారు అని దేవుడు చెప్పాడు. దేవుని పూర్ణ మనస్సుతో అనుసరించి నందున కాలేబు, యెహోషువ మాత్రమే వాగ్దాన దేశంలో ప్రవేశిస్తారు అని దేవుడు వారికి చెప్పాడు. ఈ మాటలన్నింటిని మోషే ఇశ్రాయేలీయులకు చెప్పినప్పుడు వారు చాలా దుఃఖించారు. కాని వారిలో కొందరు అవిధేయులైన చెడ్డవారు ఉదయమున లేచి ప్రభువు మాటలకు విరోధముగా కనాను దేశము వెళ్ళుటకు మొదలుపెట్టారు.అప్పుడు ఆ కొండమీదనున్న అమాలేకీయులు కనానీయులు దిగివచ్చి వారిని కొట్టి తరిమి చంపివేసారు. ప్రభువు వారితో లేనందువలన వారు మరణించవలసి వచ్చింది. ఇశ్రాయేలీయులలో వేగు చూచిన పదిమంది యొక్క అవిశ్వాసము బట్టి వారు తెగులుతో చనిపోయారు.

**సందేశము**: ప్రభువు మాటలను విశ్వసించకుండా ఇశ్రాయేలీయులు శిక్షను పొందడం మనం చూశాము. ఎంత విచారకరం! దేవుడు ఇశ్రాయేలీయులకు పాలు తేనెలు ప్రవహించు కనాను దేశము స్వాస్థ్యముగా ఇస్తాను అని వాగ్దానం చేశాడు. వారు దేవుని మాటలు నమ్మకుండా పదిమంది వేగులవారి మాటలను నమ్మారు. వారి అవిశ్వాసం చూచి దేవునికి ఎంతో కోపము కలిగింది. దేవుడు వారికొరకు ఐగుప్తీయుల మీదకు తెగుళ్లు పంపి, ఎర్ర సముద్రమును పాయలుగా చేసి, మన్నాను కురిపించి, నీటిని అనుగ్రహించిన విషయాలను అన్నింటిని మరిచిపోయారు. దేవుడు యుద్ధముల న్నింటిలో తోడుగా ఉండి తమను వాగ్దాన దేశములోనికి నడిపిస్తాడు అని వీరు నమ్మవలసింది కానీ వారు అలా నమ్మనందుకు శిక్షను పొందవలసి వచ్చింది. రు మరి ఎన్నడూ వాగ్దాన భూమిలో ప్రవేశించ లేరు

**అన్వయింపు** : ఇశ్రాయేలీయులు ఎంతో చెడ్డవారు అని మీకు అనిపిస్తుంది కదూ! దేవుడు ఎన్నో ఉపకారాలు చేసినప్పటికీ వారికి కృతజ్ఞత లేదు. వారు విధేయతతో కనాను దేశము స్వతంత్రించుకొనవలసింది అని మనము అనుకుంటాము. కానీ మనం కూడా చాలాసార్లు ఇశ్రాయేలీయుల వలె ప్రవర్తిస్తుంటాము. ప్రతి దినము బైబిల్ ద్వారా దేవుని మాటలు వింటాము. దేవుడు ఎంతో గొప్పవాడని, మన పాపములు కడిగి వేయబడి నిత్యజీవము పొందునట్లు యేసును అనుగ్రహించాడు అని తెలుసుకుంటాము, కాని ఆ మాటలను అనుసరించి నడవడానికి ఇష్టపడము.

పాప క్షమాపణ నిమిత్తము యేసుకు ప్రార్థన చేయకపోతే మనము కూడా ఇశ్రాయేలీయుల వలె అవిధేయులముగా ఎంచబడతాము. దేవుడు మనలను ఎంతో ప్రేమిస్తున్నాడు కనుక మనము ఆయన పిల్లలుగా ఉం డాలని ఇష్టపడుతున్నాడు. యేసును విశ్వసించి విధేయత చూపుటకు సహాయం చేయుమని ప్రార్థించడానికి ఇష్టపడుతున్నారా?


**కంఠతవాక్యము**: అరణ్యములో శోధన దినమందు కోపము పుట్టించినప్పటివలె మీ హృదయములను కఠిన పరచుకొనకుడి (హెబ్రీ. 3:7,8)

# వేగులవారి సమాచారము

**వేగులవారు వాగ్దాన దేశం నుండి అనేక పండ్లతో తిరిగి వచ్చారు.   సంఖ్య 13**





# వేగులవారి సమాచారము



వేగులవారు వాగ్దాన దేశం నుండి అనేక పండ్లతో తిరిగి వచ్చారు. సంఖ్య 13

గడ కర్రను
కత్తిరించండి మరియు
సూచించిన చోట
చొప్పించండి





ద్రాక్షాలను
కత్తిరించండి మరియు
సూచించిన చోట
వాటిని అతికించండి.

# పదాలను వెతకండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆ | భ | భ | ఘ | శ | ఛ | శ | ఘ | ప | ఘ | ప | శ | య | ఆ | ఆ |
| జా | ఢ | ఢ | ర | య | ఋ | వే | ఛ | ఘ | తి | ఛ | ప | ఋ | భ | ఘ |
| ను | త | ర | ఆ | భ | భ | గు | భి | ఛ | రు | తె | శ | భి | ఛ | ఛ |
| బా | త | ఢ | ర | ఆ | ఢ | ల | య | భ | గు | గు | శ | ర | ఢ | భ |
| హు | ఆ | ఢ | ఛ | ఘ | భ | వా | త | త | బా | లు | భి | య | ర | ఢ |
| వు | భ | య | ర | ర | ప | రు | వి | శ | టు | ప | ర | ర | ఘ | శ |
| లు | ఆ | ద్రా | క్షా | లు | ఢ | ర | శ్రాం | శ | ఛ | ర్వ | ఛ | ఘ | ర | ఢ |
| ఢ | శ | ఏ | ఢ | య | య | శ | తి | త | భి | తం | ఋ | ఢ | ఛ | ఛ |
| ర | భ | ఘ | య | భ | ఆ | భి | భి | భ | య | భి | ఢ | ఋ | ఘ | భి |
| ఏ | ప | భ | శ | ఏ | శ | అ | వి | శ్వా | సం | య | భ | ర | శ | ఘ |
| ఢ | ప | ఋ | త్రు | ప | ఋ | ప | ఆ | య | ఆ | ఛ | పా | లు | ప | త |
| వి | భి | ఢ | వు | భి | ఋ | ప | భ | భ | ఘ | వా | త | ర | ప | య |
| శ్వా | ఋ | ప | లు | భ | తే | నె | త | భి | త | గ్దా | ఢ | త | ఋ | త |
| సం | ర | శ | య | త | ఢ | య | భి | భ | భి | నం | ఆ | ఢ | ఋ | భి |
| ప | ర | య | ఏ | ఛ | ఛ | ఆ | ఆ | భ | త | భ | త | య | ప | భ |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. వేగుల వారు
2. వాగ్దానం
3. తిరుగుబాటు
4. అవిశ్వాసం
5. విశ్వాసం
6. ఆజానుబాహువులు
7. ద్రాక్షాలు
8. శత్రువులు
9. పర్వతం
10. పాలు
11. తేనె
12. విశ్రాంతి
13. తెగులు